# సేవాభారతి – తెలంగాణ

## రి.నెం.3136/90

# వార్షిక నివేదిక : 2022 - 2023

నా దేశంలోని ఏ ప్రాణి ఆకలితో అలమటించకూడదు అన్నారు స్వామి వివేకానంద. ఆజాది కా అమృతోత్సవాలు జరుపుకుంటున్న శుభ తరుణంలో కూడా ఒంటిపూట తిండికి నోచుకోనివారు మన భారతదేశంలో కోట్లమంది ఉన్నారు. మన దేశ జనాభాలో నాల్గవ వంతు మంది తమ కనీస అవసరాలను తీర్చుకోలేని దుర్భర స్థితిలో ఉన్నారు. 'సర్వేజన సుఖినోభవంతు' అనేది నానుడిగా అందరి నోళ్ళలో నానుతుందేగాని ఆచరణకు ఆమడదూరంలో ఉంది. సర్వేజనా సుఖినోభవంతును తారకమంత్రంగా స్వీకరించి, ఈ ఆశయ సాధనా దిశగా సమాజంలోని నిరాశ్రిత, నిరాదరణ, నిరుపేద, ఆపన్నులకు చేయూతనిచ్చి, ఆవశ్యకమైన ఆశ్రయం, వైద్య, విద్య, సాంకేతిక సేవలను అందిస్తూ, వారిలోని అవిద్య, అజ్ఞానం, అవివేకాలను తొలగించి, ఆత్మవిశ్వాసం, ఆత్మస్థైర్యం నింపి, స్వావలంబన దిశలో జాగృతపరచి మనోస్ఫూర్తిని నింపే మహోన్నత ఆశయంతో సేవాభారతి ముందుకు సాగుతున్నది. సమాజంలోని అవిద్య, అజ్ఞానం, అనారోగ్యం, సామాజిక, ఆర్థిక అసమానతలను రూపుమాపడానికి సేవాభారతి స్వయంగా వివిధ సేవా కార్యక్రమాలను రూపొందించి నిర్వహించటమే కాకుండా సమాజంలో వివిధరకాల సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న సేవా సంస్థలకు మార్గదర్శనం చేస్తూ, సమాజ సమగ్ర వికాసం కొరకు విశేషంగా కృషి చేస్తున్నది.

### సేవాభారతి మార్గదర్శనంలో నిర్వహించబడుచున్న వివిధ సేవాకార్యక్రమాలు :

*** మొత్తం ఉచిత వసతి గృహాలు - 13** — **మొత్తం విద్యార్థులు : 487**

*** నిరాశ్రిత వసతి గృహాలు - 3** — **మొత్తం విద్యార్థులు : 123**

1. వైదేహీ ఆశ్రమం, సైదాబాద్, హైదరాబాద్ – బాలికలు : 61
2. వాత్సల్య సింధు, మౌలాలి, హైదరాబాద్ – బాలురు : 18
3. శ్రీ వివేకానంద ఆవాసం, భైంసా, నిర్మల్‌జిల్లా – బాలురు : 33

*** షెడ్యూల్డ్ కులాలవారి ఉచిత వసతి గృహం - 1** — **మొత్తం విద్యార్థులు : 43**

1. శ్రీ వాల్మీకి ఆవాసం – జగిత్యాల, జగిత్యాల జిల్లా – బాలురు : 43

*** షెడ్యూల్డ్ తెగల (గిరిజన) ఉచిత వసతి గృహాలు - 3** — **మొత్తం విద్యార్థులు : 99**

1. ఏకలవ్య ఆశ్రమం – మంచిర్యాల్, మంచిర్యాల్ జిల్లా – బాలురు : 38
2. శ్రీ వ్యాస ఆవాసం – హన్మకొండ, వరంగల్ జిల్లా – బాలురు : 40
3. వనవాసీ వికాస కేంద్రం – బూర్గంపాడు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా – బాలురు : 12

**✻ బాల కార్మికుల ఉచిత వసతి గృహం - 1** **మొత్తం విద్యార్థులు : 79**

1. సాందీపని ఆవాసం, బండమీదిపల్లె, మహబూబ్‌నగర్ - బాలురు : 79

**✻ సంచార జాతుల ఉచిత వసతి గృహం - 1** **మొత్తం విద్యార్థులు : 12**

1. సంచార జాతుల ఆవాసం – నేరేడ్‌మెట్, సికింద్రాబాద్ - బాలురు : 12

**✻ ఇంటర్మీడియట్ మరియు వృత్తి విద్యా విద్యార్థుల ఉచిత వసతి గృహం - 1** **మొత్తం విద్యార్థులు : 38**

1. శ్రీ విద్యారణ్య ఆవాసం – మడికొండ, వరంగల్ జిల్లా - బాలురు : 38

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షా ఫలితాలు :

విద్యారణ్య ఆవాసం నుండి 9 మంది విద్యార్థులు ప్రథమ సంవత్సర వార్షిక పరీక్షలకు హాజరు కాగా వీరిలో ముగ్గురికి (3) 'ఏ' గ్రేడ్, నలుగురికి (4) 'బి' గ్రేడ్ వచ్చింది.

ఇంటర్ ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షలకు 14 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో ముగ్గురికి (3) 'ఏ' గ్రేడ్ రాగా, ఐదుగురికి (5) 'బి' గ్రేడ్ వచ్చింది.

**✻ మారుమూల గ్రామీణ, నిరుపేద ప్రతిభగల విద్యార్థుల ఉచిత వసతి గృహాలు - 3** **మొత్తం విద్యార్థులు : 87**

1. స్వామి వివేకానంద ఆవాసం, రామాయంపేట, మెదక్ జిల్లా - బాలురు : 56
2. శ్రీ నచికేత ఆవాసం, కిసాన్‌నగర్, నిజామాబాద్ జిల్లా - బాలురు : 16
3. శ్రీ మాధవ ఆవాసం, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా - బాలురు : 12

**✻ పాఠశాలలు : 5** **మొత్తం విద్యార్థులు : 760**

1. శ్రీ కేశవ శిశుమందిర్, కొల్లంపల్లి, మహబూబ్‌నగర్ జిల్లా - విద్యార్థులు : 348
2. శ్రీ కేశవ శిశు విద్యామందిర్, కందకుర్తి, నిజామాబాద్ జిల్లా - విద్యార్థులు : 126
3. శ్రీ వేదవ్యాస పబ్లిక్ స్కూల్, మడికొండ, వరంగల్ జిల్లా - విద్యార్థులు : 014
4. శ్రీ మాధవ విద్యాలయం, బాలాజీనగర్, సికింద్రాబాద్ - విద్యార్థులు : 246

**✻ ఉచిత బోధనా తరగతులు : (Study Centers)**

ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుండి 9వ తరగతి చదువుచున్న నిరుపేద విద్యార్థులకు ప్రతిరోజు సాయంత్రం 6–00 గంటల నుండి 8–00 గలంటల వరకు 2 గంటలపాటు పాఠశాలలో ఇచ్చిన ఇంటిపని చేయించడం, చదివించడం, వారి వారి తరగతుల్లోని వివిధ విషయాలలో వారికి వచ్చిన సందేహాలను నివృత్తి చేయడం, విద్యా స్థాయిని పెంచడం, చదువులపట్ల ఆసక్తిని, అభిరుచిని పెంచడం, చదువుతోపాటు సంస్కారం, దేశభక్తి, మహాపురుషుల జీవిత విశేషాలను తెలియజేయడం జరుగుచున్నది. ఈ బోధనా తరగతులు నిర్వహించే నిర్వాహకులకు ప్రతి నెల ప్రశిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుచున్నది.

సికింద్రాబాద్‌లోని సంచార జాతుల వారు నిర్వహించే బస్తీల్లో 11 ఉచిత బోధనా తరగతులు – 200 మంది

నల్గొండ పట్టణంలో 12 ఉచిత బోధనా తరగతులు – 240 మంది

## * కిశోరి వికాస కేంద్రాలు : 294 లబ్ధిదారులు : 6868

కిశోరి వికాస్ 2005 సం॥రంలో ప్రారంభించబడింది. ఈ కేంద్రాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుండి 10వ తరగతి చదువుచున్న బాలికల కోసం ప్రత్యేకంగా ప్రతిరోజు పాఠశాల తర్వాత రెండుగంటలపాటు విద్య, వృత్తివిద్య, గృహవైద్యం, యోగ, సంస్కారం, దేశభక్తి మున్నగు విషయాలలో శిక్షణను ఇవ్వడం జరుగుచున్నది. అంతేగాకుండా బాలికల ఆత్మరక్షణ కోసం ప్రత్యేకంగా శిక్షణను ఇవ్వడం జరుగుచున్నది. వీరికి ఆరోగ్యం కోసం నిరంతర వైద్య పరీక్షలు, చికిత్స, పౌష్ఠికాహారం అందించడం జరుగుచున్నది. ఈ శిక్షణ ద్వారా బాలికలను ఉత్తమ మహిళలుగా తీర్చిదిద్దడం, చక్కటి కుటుంబ వ్యవస్థ నిర్మాణానికి కృషి, తద్వారా శాంతియుత, సుసంపన్న, పటిష్ట సమాజ నిర్మాణానికి పాటుపడుచున్నది.

కిశోరి కేంద్రాలను సమర్థవంతంగా, ప్రభావవంతంగా నిర్వహించుటకు ప్రతి నెల మొదటి ఆదివారం విద్య, వృత్తి విద్య, ఆరోగ్య, యోగ, సంస్కార, దేశభక్తి మున్నగు విషయాలలో ప్రశిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుచున్నది. ఈ శిక్షణా తరగతుల్లో సమాజంలో వివిధ విషయాలలో నిపుణులైన, గుర్తింపు పొందిన ప్రముఖ వ్యక్తుల ద్వారా వీరికి ప్రత్యేక శిక్షణను ఇవ్వడం జరుగుచున్నది.

**కిశోరి కేంద్రాలు మరియు కిశోరి కేంద్రాల ద్వారా నిర్వహించబడుచున్న ఇతర సేవా కార్యక్రమాలు :**

| | **లబ్ధిదారులు** |
|---|---|
| కిశోరి కేంద్రాలు – 273 (226 గ్రామాలలో) | **6582** |
| బాల సంస్కార కేంద్రాలు – 381 (308 బస్తీలలో) | **3142** |
| మాతృమండలిలు – 28 | **242** |
| తరుణీ వికాస్ – 28 | **188** |
| భజన కేంద్రాలు – 09 | **99** |

## * కౌశలం సెంటర్ ఫర్ ఎక్సలెన్స్:

ఆధునిక కాలంలో సాంకేతిక శిక్షణ తప్పనిసరియైనది. ఉద్యోగ సముపార్జన, స్వతంత్ర జీవనం, విద్య, వైద్యం ప్రతిదీ సాంకేతికతోనే ముడిపడి ఉన్నాయి. సాంకేతిక శిక్షణ పొందిన వారిలో ఆత్మవిశ్వాసం, ఆత్మస్థైర్యం కలిగి తద్వారా స్వావలంబన జీవనం సుసాధ్యం. సేవాభారతి స్థానిక అవసరాలకు అనుగుణంగా వివిధరకాలైన సాంకేతిక శిక్షణా కేంద్రాలను రూపొందించి యువతకు శిక్షణను ఇచ్చి ప్రోత్సహిస్తుంది.

### మడికొండ, వరంగల్ జిల్లా : లబ్ధిదారులు : 38 మంది

2015 డిసెంబర్ మాసం నుండి గోద్రేజ్ ఒకేషనల్ ట్రైనింగ్ స్కూల్ వారి సౌజన్యంతో రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్, ఎయిర్ కండిషనర్, ఎలక్ట్రానిక్ ఒవెన్ మున్నగు గృహోపకరణములలో మూడు నెలల శిక్షణను 19 బ్యాచ్‌లకు ఇవ్వడం జరిగింది. ఈ కోర్సుల్లో శిక్షణ పొందిన 288 మందిలో 170 మంది గోద్రేజ్, ఐ.ఎఫ్.బి., శామ్‌సంగ్, ఎల్‌జి, వోల్టాస్ కంపెనీలలో ఉద్యోగం పొందినారు. మిగిలినవారు స్వంత షాపు లేదా ఇతర షాపులలో పనిచేయుచున్నారు.

**వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాలు : 12**

**1. కౌశం సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్, మణికొండ - 12**

ఏ.సి. రిఫ్రిజిరేటర్, వాషింగ్‌మెషిన్, ఎలక్ట్రానిక్ ఒవెన్ మున్నగు గృహోపకరణాల శిక్షణ, మూడు నెలల శిక్షణ గోద్రేజ్ వారి సౌజన్యంతో.

**2. కుట్టు శిక్షణా కేంద్రాలు - 4** **లబ్ధిదారులు : 94**

| | |
|---|---|
| 1. వివేకానంద వృత్తి విద్యా కేంద్రం, కూకట్‌పల్లి | 70 |
| 2. చర్లపల్లి, సికింద్రాబాద్ | 06 |
| 3. ఫిలింనగర్, హైదరాబాద్ | 08 |
| 4. దమ్మాయిగూడ, సికింద్రాబాద్ | 10 |

**3. జనరల్ డ్యూటీ అసిస్టెంట్ శిక్షణ కేంద్రం :** **లబ్ధిదారులు : 60**

3 నెలల శిక్షణ. ఒక నెల 'ఆన్ జాబ్ ట్రైనింగ్' ఆసుపత్రిలో. ప్రస్తుతం 11 మరియు 12వ బ్యాచ్ నడుస్తున్నది.

**4. ప్రీ ఆర్మీ ట్రైనింగ్, మంచిర్యాల :** **లబ్ధిదారులు : 75**

ఆర్మీ, అగ్నివీర్, పోలీస్, పి.ఈ.టి. తదితరములకు శారీరిక, మానసిక శిక్షణ. శిక్షణా కాలం రెండు నెలలు. పోటీ పరీక్షలకు శిక్షణ మరియు స్టడీ మెటీరియల్ ఇవ్వడం, సుదూర ప్రాంతాల నుండి వచ్చిన 30 మంది మహిళలకు వసతి మరియు భోజన సౌకర్యాలు సమకూర్చడం. శిక్షార్థులకు ఉదయం అల్పాహారం, పాలు ఇవ్వడం జరిగింది.

**5. మంచిర్యాలలో 200 మందికి గ్రూప్స్‌లో శిక్షణ మరియు స్టడీ మెటీరియల్ ఇవ్వడం జరిగింది.**

**6. టెట్ కోచింగ్**

| | |
|---|---|
| నిజామాబాద్‌లో (145 మంది మహిళలు, 25 మంది పురుషులు) | 170 మంది |
| కామారెడ్డి (100 మంది మహిళలు, 20 మంది పురుషులు) | 125 మంది |

టెట్ పరీక్షలకు హాజరవుతున్న గ్రామీణ, నిరుపేదలకు రెండు నెలల పాటు ఉచిత శిక్షణ, భోజనం సౌకర్యం ఏర్పాటు చేయడమైనది.

**జిజ్ఞాస, మంచిర్యాల : బాలురు-8135, బాలికలు-8964** **లబ్ధిదారులు : 17,000**
**(ఉపాధ్యాయులు-892)**

235 ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు విజ్ఞానశాస్త్ర ప్రయోగాలు, మానవ, జంతు అవయవ నిర్మాణాలు, మొక్కల నిర్మాణం, ఎదుగుదల మున్నగు విషయాలను వివరించి చదువుపట్ల ఆసక్తిని కలిగించడం, విద్యాస్థాయిని పెంచడం.

## ఆరోగ్యం

* **సంజీవని :** సంచార వైద్యశాల 1999 మే 21వ తేదీన ప్రారంభించబడి, 54 బస్తీల్లో వైద్య సేవలను వారి వాకిటి ముంగిళ్ళలోనే అందించింది. ఆరోగ్య అవగాహన, శుభ్రత, మంచి ఆహారం తద్వారా ఆయా బస్తీల్లో గణనీయ మార్పుకు కారణమైంది. ప్రస్తుతం 6 బస్తీల్లో ప్రతి 15 రోజులకు ఒకసారి ప్రతి క్యాంపులో 60–70 మందికి వైద్య సేవలను అందిస్తున్నది.

* **సేవాభారతి కార్యాలయం :** నింబోలి అడ్డ, కాచిగూడ, హైదరాబాద్‌లో ప్రతి నెల రెండవ గురువారం 'డయాబెటిక్ క్యాంపు' 1997వ సంవత్సరం నుండి ప్రముఖ డయాబెటిక్ వ్యాధి నిపుణులు డా॥మోదిగారి సౌజన్యంతో నిరాటంకంగా కొనసాగుతున్నది.

  ప్రతి బుధవారం ఉచిత కంటి పరీక్షలు, కంటి అద్దాల పంపిణి.

  డెంటల్, జనరల్ సర్జన్, ఆర్థోపెడిక్స్, డెర్మటాలజి, యూరాలజి మున్నగు డాక్టర్లు తమ సేవలను 15 రోజులకు ఒకసారి అందిస్తున్నారు.

  వైద్య శిబిరాలు – రామంతపూర్, గోల్‌నాకలో నిర్వహిస్తున్నారు.

* **సహాయతా కేంద్రాలు (Help Desks) : 2**

వివిధ వ్యాధులతో సుదూర ప్రాంతాల నుండి వచ్చిన వారికి ఏ విభాగం ఎక్కడ ఉందో తెలియడానికి చాలా సమయం పడుతుంది. ఓ.పి. సమయం మధ్యాహ్నం వరకే ఉండడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి వారికి Help Desks ద్వారా సహకారం అందించడం.

1. ప్రభుత్వ హోమియో వైద్యశాల, రామాంతపూర్, హైదరాబాద్.
2. ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల, కోఠి, హైదరాబాద్.
3. ప్రభుత్వ నీలోఫర్ పిల్లల వైద్యశాల, రెడ్‌హిల్స్, హైదరాబాద్.

* **ఆసుపత్రులు**

వివేకానంద వైద్యశాల, సూర్యాపేట జిల్లా మునగాల మండలం కొక్కిరేణి గ్రామంలో 15 పడకల ఆసుపత్రి.

ప్రతి నెల 150 మందికి ఉచిత వైద్య సేవలు. రెండు నెలల క్రితం వ్యాధి నిర్ధారణ పరీక్షలు కూడా ప్రారంభించడం జరిగింది.

సీతారాంబాగ్, హైదరాబాద్‌లో 4 అంతస్తుల భవనంలో 50 పడకల ఆసుపత్రి.

వ్యాధి నిర్ధారిత పరీక్షలు, శస్త్ర చికిత్సకు అధునాతన సౌకర్యాలతో ఆపరేషన్ థియేటర్.

* **విద్యార్థుల పరీక్షలు – ఫలితాలు**

కిశోరి వికాస్ నుండి 59 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు వ్రాశారు. వీరిలో 55 మంది ఉత్తీర్ణులైనారు.

99% మార్కులతో సి.అనూష ప్రథమశ్రేణిలో వచ్చింది.

విద్యారణ్య ఆవాసం నుండి 26 మంది ఇంటర్ పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 15 మంది ఉత్తీర్ణులైనారు.
కిశోరి వికాస్ నుండి 144 మంది బాలికలు పదవ తరగతి పరీక్షలు వ్రాయగా, 143 మంది ఉత్తీర్ణులైనారు.
6 గురు 10 జి.పి.ఏ సాధించారు.
వివిధ ఆవాసాల నుండి 47 మంది పదవ తరగతి పరీక్షలు వ్రాయగా, 45 మంది ఉత్తీర్ణులైనారు.
వీరిలో 9.8 జి.పి.ఏ. ఇద్దరు సాధించారు.

## సమావేశాలు - సూచనలు :

* సేవాభారతి నియమబద్ధంగా కార్యవర్గ సమావేశాలు నిర్వహిస్తూ తగిన నిర్ణయాలు చేస్తూ, సేవాకార్యక్రమాలు, ఇతర కార్యక్రమాలు సవ్యంగా, నిరాటంకంగా జరిగేందుకు కృషి చేస్తుంది.
* సంవత్సరంలో రెండుసార్లు ప్రాంత సమావేశాలు నిర్వహించి వివిధ ప్రకల్ప కార్యవర్గాలను, పూర్తి సమయ కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ, రిజిస్ట్రేషన్, రెన్యువల్, ఆడిటింగ్, అక్కౌంటింగ్ లను సకాలంలో పూర్తి చేసేందుకు సూచనలు, సలహాలు అందిస్తుంది.
* వార్షిక ప్రారంభంలో నడుస్తున్న సేవా కార్యక్రమాలు, నూతన కార్యక్రమాల యోజన, వాటి బడ్జెట్ ప్రతిపాదన, పరిశీలన చేస్తుంది.
* దాతల, వాలంటీర్ల, వైద్యుల సమావేశాలు నిర్వహిస్తూ, వారిని సేవా కార్యక్రమాలలో జోడిస్తుంది.
* రాష్ట్రీయ సేవాభారతితో సమన్వయం చేసుకుంటూ, సమావేశాలు ప్రశిక్షకులకు కార్యకర్తలను పంపుతుంది. ప్రశిక్షకుల శిక్షణా వర్గ, నిరాశ్రిత వసతి గృహాల, ఆపద ప్రబంధన్, యాప్ శిక్షణ, సోషల్ మీడియా శిక్షణ మున్నగు వాటికి ఎంపికచేసిన కార్యకర్తలను పంపించడం జరిగింది.

  పూర్తి సమయ కార్యకర్తలు : 32+15 కిశోరి

  ఇతర ఉద్యోగులు : 126+360 కిశోరి

## సి.ఎస్.ఆర్. ఫండ్ :

* సి.ఎస్.ఆర్. ఫండ్ ద్వారా వసతి సౌకర్యాలను మెరుగుపరచడం.ల
* సేవా కార్యక్రమాలను విస్తృతపరచడం.
* విద్య, వైద్య, సాంకేతిక, ఉద్యోగ విషయాలలో నిరుపేదలకు అండగా నిలవడం.
* యశోద ఫౌండేషన్ ద్వారా 7.5 కోట్ల రూపాయల ఆర్థిక సహాయంతో నూతన భవన నిర్మాణాలను చేపట్టి సకాలంలో పూర్తి చేయడం జరిగింది.

ఇతర సి.ఎస్.ఆర్. దాతలు :

❋❋❋